క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే లక్ష్యం



కార్యకర్తలతో మాట్లాడుతున్న దేవేందర్ యాదవ్

సిరిసిల్లటౌన్: ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ పట్టణ ఎన్నికల అధికారి కొక్కు దేవేందర్ యాదవ్ అన్నారు. శనివారం బీజేపీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై శివనగర్‌లోని హరిహర బాంకెట్ హాల్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బూత్ అధ్యక్షుల ఎన్నిక, పట్టణ అధ్యక్షుడి ఎన్నిక వారం రోజుల్లో జరుగుతుందని, పార్టీలో పనిచేసేవారికే పట్టం కట్టాలని సూచించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, సీనియర్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్, అన్నల్ దాస్ వేణు, దూమల శ్రీకాంత్, పట్టణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఉచిత బస్ పాస్‌లు పంపిణీ



గంభీరావుపేట: మండలకేంద్రానికి చెందిన వందమంది దివ్యాంగులకు దాత రాచర్ల పార్థసారథి శర్మ సహకారంతో ఉచిత బస్ పాస్‌లను సిరిసిల్ల ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు శనివారం పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు వెంకటస్వామి, ఆర్టీసీసిబ్బంది రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



డైట్ మెనూ ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్

ఎల్లారెడ్డిపేట: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. దుమాలలోని ఏకలవ్య గురుకులంలో కామన్ డైట్‌ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలతో చదవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్ పాల్గొన్నారు.

జ్యోతిబాపూలేలో బీసీ డిగ్రీ కళాశాలలో..

మండలంలోని జ్యోతిబాపూలే బీసీ డిగ్రీ కాలేజీలో కామన్ మెనూను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేరాబేగం, ఎంపీడీవో సత్తయ్య, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ప్రారంభించారు. నాయకులు సెస్ డైరెక్టర్ కృష్ణహరి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

సద్గుణాచారికి అవార్డు



ముస్తాబాద్: ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితుడు, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు రాజూరి సద్గుణాచారికి ఉత్తమ జ్యోతిష శిరోమణి అవార్డు వరించింది. తిరుపతిలో మహతి ఆడిటోరియంలో ఎస్ఎస్ లైవ్ ఆస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నాడీ సెమినార్ విభాగంలో సద్గుణాచారికి ఉత్తమ శిరోమణి అవార్డును టీటీడీ ప్రధాన అర్చకులు పీవీ రంగాచార్యుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయనను ముస్తాబాద్ విశ్వకర్మలు అభినందించారు. తెలంగాణ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి, మనోహర్‌శాస్త్రి, మహేశ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలింగార్చన నిర్వహించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నంది కిషన్, వేణుగోపాలస్వామి మాజీ చైర్మన్ మేగి నర్సయ్య, కేశవ పెరమండ్ల ఆలయం అధ్యక్షుడు పారిపెల్లి రాంరెడ్డి, నాయకులు నర్సయ్య, ఈశ్వరయ్య, రాజం పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ చొరవతో వీధిలైట్లు

ముస్తాబాద్: చీకట్లో నిత్యం బస్సుల కోసం విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఓ హెడ్‌కానిస్టేబుల్ అక్కడ వీధి లైట్లు ఏర్పాటు చేశారు. నామాపూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు రోజూ సాయంత్రం బస్టాప్ వద్ద లైట్లు లేకపోవడంతో చీకట్లోనే భయంభయంగా బస్సులకోసం వేచి ఉంటున్నారు. ఇది గమనించిన హెడ్‌కానిస్టేబుల్ బాల్‌నర్సయ్య మోడల్‌స్కూల్ బస్టాప్ వద్ద రెండు స్తంభాలకు లైట్లను బిగించినట్లు ఆయన తెలిపారు.

అందమైన ఇంటీరియర్

- యూపీవీసీ ఫర్నిచర్‌తో ఇంటికి సరికొత్త అందం
- వెరైటీల్లో తలుపులు, కిటికీలు
- ధర తక్కువ.. నాణ్యత ఎక్కువ





సండే స్పెషల్

సిరిసిల్లటౌన్: సామాన్యుల నుంచి సంపన్నుల వరకు ఇంటీరియర్ అందంగా ఉండాలని కోరుకుంటున్నారు. వారి బడ్జెట్ బట్టి ఇంట్లో ఆకట్టుకునే డెకరేషన్‌కు ప్రాధాన్యమిస్తున్నారు. ఎక్కువకాలం మన్నికగా ఉండి.ఎండ, వాన, చలి, వేడి నుంచి రక్షణగా ఉండే యూపీవీసీ ఫర్నిచర్‌ను కోరుకుంటున్నారు. కలప, కార్డ్‌బోర్డ్, డెకోలం బదులుగా యూపీవీసీతో అదిరేటి ఫర్నిచర్‌ను తయారు చేయించుకుంటున్నారు. ఆధునిక హంగులతో అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటున్న యూపీవీసీ ఫర్నిచర్‌పై సండే స్పెషల్ కథనం..

టేకు తదితర చెక్కతో చేసిన తలుపులు, కిటికీల చోట యూపీవీసీ వాడుతున్నారు. కాలంతో పాటు మన్నిక, మెరుపుదనం ఎక్కువగా ఇవ్వడంతో ఇంటి గుమ్మానికి, తలుపులు, కప్‌బోర్డులు, అల్మారాలు, సోఫాసెట్స్, డైనింగ్ టేబుల్స్, కుర్చీలు, రూఫ్‌కు అన్నింటికీ యూపీవీసీ(అన్ ప్లాస్టిసైజడ్ పాలీవినైల్ క్లోరైడ్)ని వినియోగిస్తున్నారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునేవారు యూపీవీసీ వినియోగించుకునేందుకు ఇష్టపడుతున్నారు.

యూపీవీసీ ఉపయోగాలివీ..

నూతనంగా ఇంటి నిర్మాణం చేసే యజమానులు యూపీవీసీ విండోస్, డోర్స్, కబ్‌బోర్డులు, రూఫ్ అలంకారానికి ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఎలాంటి రసాయనకర పదార్థాలు లేకుండా పర్యావరణ హితమైనవి కావడంతో వీటిని డిమాండ్ పెరిగింది. అన్ని వాతారవణ పరిస్థితులను తట్టుకోగలవు. బహుళ అంతస్తుల నుంచి సామాన్య గృహాలకు వీటిని వినియోగిస్తున్నారు. ప్రస్తుతం సిరిసిల్లలోని అపార్ట్‌మెంట్, హాస్పిటల్, హోటళ్లు, విద్యాసంస్థలు, తదితర కార్యాలయాల్లో వీటి వినియోగం పెరిగింది. వీటికి చెదలు పట్టడం, తుప్పు పట్టకపోవడంతో పాటు అనేక ప్రయోజనాలు ఉండడంతో మార్కెట్‌లో వినియోగం పెరిగింది.

అదిరెన్..డెకరేషన్..

ఇల్లు అందంగా కనిపించడంలో ఫర్నిచర్ ప్రత్యేక పాత్ర. వంటకు మోడుల్యార్ కిచెన్, ప్రధాన ద్వారం, కప్‌బోర్డులు, టీవీ యూనిట్లు, డైనింగ్ టేబుల్స్, రూఫ్ డెకరేషన్, బెడ్స్, బీరువాలు, బాల్కనీలో స్లైడర్స్, వార్డ్‌రోబ్, డ్రెస్సింగ్‌టేబుల్ అన్నింటికీ యూపీవీసీ షీట్లతో తయారు చేస్తున్నారు. ఇవి ఇంటికి వచ్చే ఆహుతులతో అదిరెన్ డెకరేషన్ అనిపించేలా ఉంటున్నాయి. కలపతో చేసిన తలుపులు, కిటికీలు చేసేందుకు ఖర్చుతో కూడకున్న పని. వీటి డిజైన్లను బట్టి ధరలు కూడా అధికంగా ఉంటాయి. కానీ యుపీవీసీల ధరలు అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా లభ్యమవుతున్నాయి. వీటి ధర ఒక్క స్కేర్ ఫీట్‌కు నాణ్యత బట్టి రూ.350 నుంచి 600 వరకు ఉంటుందని వ్యాపారస్తులు తెలుపుతున్నారు. పీవోపీ సీలింగ్, వాల్‌పుట్టి, పెయింట్స్‌తో పనిలేకుండా యూపీవీసీ సీలింగ్, వాల్‌పానెల్స్ చేయించడం ప్రస్తుతం ట్రెండ్‌గా మారింది. నూరుశాత వాటర్ రెసిస్టెంట్, తర్మిట్ ప్రూఫ్ (చెదలు పట్టకుండా) ఉండటం యూపీవీసీ ప్రత్యేకత. ఫర్నిచర్ జీవితకాలం పాటు మన్నికగా ఉంటుందని వినియోగదారులు చెబుతున్నారు.



కలప అవసరం లేకుండా



కలప అవసరం లేకుండా యూపీవీసీతో ఫర్నిచర్ చేయించుకోవచ్చు. చెక్కతో చేసిన తలుపులు, కిటికీలకు బదులు కస్టమర్లు యూపీవీసీ ఎక్కువగా ఉపయోగిస్తునారు. గుజరాత్, హైదరాబాద్ నుంచి మెటీరియల్స్‌ను తెప్పించి తలుపులు, కిటికీలను తయారు చేసి ఇతర ప్రాంతాలకు కూడా విక్రయిస్తున్నాం. కస్టమర్లు కోరిన డిజైన్లలో ఇంటీరియర్ అందిస్తాం. మావద్ద ఇరవై మంది ఉపాధి పొందుతున్నారు. – దుమాల రాజు, యూపీవీసీ డీలర్, సిరిసిల్ల

వేలాది డిజైన్లలో..



యూపీవీసీ ఫర్నిచర్ 30 ఏళ్ల గ్యారెంటీతో అందిస్తున్నాం. ఆరేళ్లుగా సిరిసిల్లలో యూపీవీసీతో వేలాది డిజైన్లలో హాల్, కిచెన్, టెర్రాస్, బాల్కనీ, లివింగ్ రూమ్, డైనింగ్ రూమ్, కారిడార్‌లో ఫర్నిచర్ చేస్తున్నాం. కస్టమర్లు ఆన్‌లైన్‌లో కనిపించే డిజైన్లు అడిగినా వారి అభిరుచికి తగ్గట్టుగా తయారు చేసిస్తున్నాం. కలప ధరలతో పోలిస్తే వ్యత్యాసం ఎక్కువగా ఉండదు. – కోడం విజయ్, ఇంటీరియర్ డిజైనర్

క్రీడలతో పోటీతత్వం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సిరిసిల్లలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



సిరిసిల్ల టౌన్ : మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: క్రీడలతో విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మినీ స్టేడియంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం, శారీరక ధృడత్వం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని సృజనాత్మను వెలికితీసి ఆయా రంగాల్లో రాణించేలా కృషిచేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్మల స్వరూప, ,డైరెక్టర్ కమ్మం గణేశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, పాఠశాల ఏజీఎం రాజు, నాయకులు నర్సయ్య, బాలరాజు, టోనీ, దేవరాజు, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం

వేములవాడరూరల్: ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం చింతల్‌ఠాణాలో మంజూరైన రూ.7లక్షల 61వేల విలువైన 19 సీఎం సహాయనిధి చెక్కులను నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. సీఎం సహాయనిధి ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 800 కోట్ల పైచిలుకు ఇచ్చినట్లు తెలిపారు. గతనెల 20న సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ వచ్చిన సందర్భంగా ప్రజలకు 4,696 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశారు. రానున్న రోజుల్లో పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముంపు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న 3,600 దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, గాలిపల్లి స్వామి, వంగ పర్శరాములు, దేవరాజం, రాజమల్లయ్య, శ్రీనివాస్, సాయి, ఎర్రం రాజు, ప్రభాకర్‌రెడ్డి, దేవరాజు, సుధాకర్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

‘అవినీతి బయటపడుతుందనే కాంగ్రెస్‌పై దుష్ప్రచారం’




మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వంలో భాగమేనన్న విషయాన్ని విస్మరిస్తున్నారని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే. మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాల్సింది పోయి పామ్ హౌజ్‌కే పరిమితం కావడం ఏంటని ప్రశ్నించారు. సిరిసిల్లలో పదేళ్లుగా కేటీఆర్, ఆయన అనుచర బృందం సాగించిన దోపిడీ బహిర్గతమైతుందన్న భయం బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తుందన్నారు. లగచర్ల సంఘటనలో రైతుకు బేడీలు వేసిన అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి సస్పెండ్ చేశారన్నారు. సిరిసిల్లలో ఇప్పటికీ అధికారులు బీఆర్ఎస్‌కు అనుకూలంటా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కేటీఆర్ అవినీతి, దోపిడీ ఒక్కొక్కటిగా బహిర్గతం అవుతున్నందునే కాంగ్రెస్‌పై దుష్ప్రచారానికి ఒడిగట్టారన్నారు. ఇటీవల అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన ఘటనలపై పోలీసులు వెంటనే దోషులను పట్టుకోవాలన్నారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, సీనియర్ నాయకులు సూర దేవరాజు, గడ్డం నర్సయ్య, కత్తెర దేవదాసు, రాగుల జగన్, భీమారం శ్రీనివాస్, నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, బొద్దుల శ్రీనివాస్, ఆడెపు చంద్రకళ, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

తంగళ్లపల్లి: మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నూతన కార్యవర్గాన్ని శనివారం ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా సావనపెల్లి బాలయ్య, అధికార ప్రతినిధి గుండు ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా చదల రాకేష్, కుర్మ రాజు, ప్రధాన కార్యదర్శిగా ఆవునూరి నరేష్, కార్యదర్శులు కొమ్మెట పెద్ద దేవయ్య, మాంకాళి రవి, కోలపురి సురేశ్, సంయుక్త కార్యదర్శులుగా బొద్దు బాలయ్య, అక్కెపల్లి ప్రశాంత్, కోలపురి నరేశ్, కార్యవర్గ సభ్యులుగా సిరిసిల్ల మహేశ్, జడల గంగారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు, జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న బాలయ్య

ఎమ్మెల్యేకు సన్మానం



బోయినపల్లి: మండలకేంద్రంలోని ఆర్ఎంపీ భవన్‌లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండల ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వీసీ. వినోద్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు వెంకటేశ్, ఏనుగుల అనిల్‌కుమార్, అక్కెనపల్లి ఉపేందర్, ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశం, బిల్ల గణేశ్, వేముల అశోక్, పచ్చునూరి సుధాకర్, లక్ష్మీనారాయణ, గడ్డం శ్రీనివాస్, మోహినొద్దిన్, పులి హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

పోస్టల్ పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోస్టల్ అధికారులు

బోయినపల్లి: బోయినపల్లి సబ్ పోస్టు ఆఫీసు పరిధి కొదురుపాకలో పోస్టల్ పథకాలపై శనివారం పోస్టల్ సిబ్బంది అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి పోస్టల్ పథకాలపై కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మేలోరిసియర్ మల్లేశం, బోయినపల్లి ఎస్పీఎం మంచాల విఠోబా స్వామి, బీపీఎంలు కుమారస్వామి, కట్ట కిరణ్, విజయ్ చంద్రశేఖర్, సిబ్బంది తడుక రాజు, నాగభూషణ,ం మారుతి తదితరులు ఉన్నారు.

● నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యుల సమావేశం

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యుల సమావేశం శనివారం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈనెల 24న నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు అర్షద్ ఖాన్ వస్తున్నారని ఆయనకు స్వాగతం పలికేందుకు జిల్లా నుంచి సభ్యులు తరలిరావాలన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్బర్, మహిళా అధ్యక్షురాల షాహిదా బేగం, మీడియా సెల్ జనగామ రమేశ్, కార్యదర్శి గాంధీ, జాయింట్ సెక్రటరీ సత్యనారయణ, సలహాదారు నవీన్ పంతులు, దేవరాజు, సాగర్ పాల్గొన్నారు.

● పేర్లు నమోదు చేసుకోవాలి

రుద్రంగి: డ్రైవింగ్ లెసెన్సు లేని 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఆన్‌లైన్ రుసుముతో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా లైసెన్స్ మేళాలో లైసెన్సు పొందేందుకు తమ పేర్లు రుద్రంగి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు, ఎస్సెస్సీ మెమోతో డిసెంబర్ 19న సాయంత్రం 5 గంటలల్లోపు నమోదు చేసుకోవాలని సూచించారు.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో కోతులబెడద ఎక్కువైంది. గుంపులుగా ఇళ్లలో చొరబడి దాడులు చేస్తున్నాయి. వానరదండును గ్రామం నుంచి దాటించి తమకు రక్షణ కల్పించాలని పలుసార్లు విన్నవించినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. నెలరోజుల వ్యవధిలో గ్రామానికి చెందిన నలుగురిపై దాడులు చేశాయి. బయటకు వెళ్లేందుకు జనం జంకుతున్నారు. కోతుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి, ఎల్లారెడ్డిపేట: ఫోన్ నంబర్ : 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి



చందుర్తి: ఎస్సీ హాస్టల్‌లో అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం



ముస్తాబాద్‌లో విద్యార్థులతో భోజనం చేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ రాణి, అధికారులు

సిరిసిల్లటౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో శనివారం కామన్ డైట్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలోని కిచెన్, స్టోర్ రూం, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. డీఎస్ సీడీఓ విజయలక్ష్మి, గురుకుల కో ఆర్డినేటర్ థెరిసా, తహసీల్దార్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

శివనగర్‌లోని ఎంఎజేపీబీసీడబ్ల్యూబీ హాస్టల్‌లో డైట్ మెనూ ప్రారంభోత్సవంలో సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కే.కే మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, బీమారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఇందిరమ్మకాలనీలో గిరిజన పాఠశాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారయణ గౌడ్, బద్దెనపల్లి గురుకులంలో ఏఎంసీ చైర్‌పర్సన్ స్వరూప తిరుపతి రెడ్డిలు కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని పాల్గొన్నారు.

చందుర్తి: మండలకేంద్రంలో ఎస్సీ హాస్టల్‌లో కామన్ డైట్ మెనూపై జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం విద్యార్థులకు అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు, నాయకులు భోజనం చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో న్యూ కామన్ డైట్ కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి ప్రారంభించారు. తహసీల్దార్ సురేశ్, విద్యాకమిటీ చైర్మన్ వెంకటి, ప్రిన్సిపాల్ ఉదయ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి మండలకేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో నిర్వహించిన కామన్ డైట్ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎంపీడీవో నట్రాజ్, హాస్టల్ వార్డెన్ రవీంద్ర స్వామి, నాయకులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్ కేజీబీవీ పాఠశాల, హాస్టల్‌ను మండల విద్యాధికారి కృష్ణహరి ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల వసతి గృహంలో కామన్ డైట్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్య ప్రారంభించారు. ఇల్లంతకుంట ఎస్సీ బాలుర వసతి గృహంలో వ్యవసాయ శాఖ ఏడీ రామారావు, గాలిపెల్లి బీసీ బాలుర వసతి గృహంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి రామకృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గంభీరావుపేట: మండలంలోని నర్మాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏఎంసీ చైర్‌పర్సన్ విజయ కొత్త మెనూను ప్రారంభించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు హమీద్, పాఠశాల ప్రిన్సిపాల్ సృజన, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. మండలకేంద్రంలోని బాలికల, బాలుర వసతి గృహాల్లో ప్రత్యేకాధికారులు రాజేందర్, శ్రీనివాస్, ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో రాజేశ్వర్ భోజనాన్ని పరిశీలించారు.

కోనరావుపేట: వసతి గృహాల్లోని విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడి, వీర్నపెల్లి ఏఎంసీ చైర్మన్ రాములునాయక్ అన్నారు. ధర్మారంలోని ఎస్సీ వసతి గృహంలో, కోనరావుపేటలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ బాలునాయక్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, హెచ్ఎం గీతాభవాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు అభినందన



యువకులను అభినందిస్తున్న ఎస్సై మారుతి

వేములవాడరూరల్: స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీ విభాగానికి ఇద్దరు యువకులు ఎంపికయ్యారు. యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందిన వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన అరవింద్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్, కోనరావుపేట మండలం మరిమడ్లకు చెందిన రాకేష్ సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగాల్లో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ఎస్సై మారుతి యువకులను అభినందించారు. యువ ఫౌండేషన్ అధ్యక్షుడు, కానిస్టేబుల్ రాజశేఖర్‌ను కూడా ఆయన అభినందించారు.

బీఎస్ఎఫ్‌కు ఎంపిక



వేణు

కోనరావుపేట: మండలంలోని పల్లిమక్తకు చెందిన పల్లి వేణు బీఎస్ఎఫ్ (బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్)కు ఎంపికయ్యాడు. వేణు తండ్రి శ్రీనివాస్‌గౌడ్ గ్రామంలో గీతకార్మికుడిగా పనిచేస్తుండగా తల్లి లావణ్య బీడీ కార్మికురాలిగా పనిచేస్తోంది. బీఎస్ఎఫ్‌కు ఎంపికైన వేణును గ్రామస్తులు అభినందించారు.

● పరామర్శ

కోనరావుపేట: మామిడిపల్లి గ్రామానికి చెందిన ఏఎంసీ డైరెక్టర్ సాసాల మల్లారెడ్డిని తల్లి బుచ్చిరాజవ్వ మృతిచెందగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నాయకులు మల్లేశం, రాంరెడ్డి, నంద్యాడపు సాగర్, రాములు, ప్రేమ్‌చంద్ తదితరులు ఉన్నారు.